# అల్లరి ALLARI



## చెప్పుకోండి

- దేహం మొత్తం కళ్లుం టాయి.. దేవేంద్రుణ్ని కాను. నరవాహనం లేనిదే నడిచిపోలేను. నాకు జీవం లేదు కానీ.. జీవుల్ని చంపుతాను?

  **- వల**

- ఇల్లు మొత్తం వెలుగు, బల్ల కింద చీకటి?

  **- దీపం**

- గోడకు గొలుసు పండు!?

  **- లాంతరు**

## పెద్దల మాట

సాధ్యమని తలిస్తే.. ఎంతటి పనైనా సులువుగా పూర్తవుతుంది.

**- మహాత్మా గాంధీ.**



## టంగ్ ట్విస్టర్స్



Really leery,
rarely Larry

## తేడాలు కనిపెట్టండి





**చుక్కల ఆధారంగా బొమ్మ గీసి, రంగులు వేయండి.**

## హిందీ కథ

# అంతుకు అంతు

**... ✍ పత్తిపాక మోహన్**

**గాడిదికి** తోడుంటదని

నసిరుద్దిన్ ఒక కుక్కను గొన్నడు. అది ఊరు కుక్క. దానిని ఎంత పాయిరం జేసినా.. ఎన్ని ఇకమతులు నేర్పినా.. దాని బుద్ధి వోనిచ్చుకోలేదు. ఒకపారి పక్కింటామె ఏదో పనివడి నసిరుద్దిన్ ఇంటికి అచ్చింది. కొత్తామెను సూడంగనే.. కొత్త కుక్క బుగులు వడ్డది. ఉరికిపోయి రెండు పిక్కలు అందుకున్నది. మాపటికి పక్కింటాయినె నసిరుద్దిన్ తానకు షికాయితుకు అచ్చిండు. కుక్కమీద కోపానికచ్చి మాలెస్క మాటలన్నడు. ఆఖరికి నసిరుద్దిన్.. ''ఇగో మియా! గిట్లగాదు.. అంతుకు అంతు వెట్టుకుందాం. మీ బేగంను మా కుక్క గర్శింది గదా! మీ కుక్కతోని మా బేగంను కరిపియ్యి!'' అంట జెప్పిండు. దానికి పరేషానైన పక్కింటాయినె.. ''నీకు బేగం లేకపాయె! నాకు కుక్క లేకపాయె!'' అంట నోరెల్లవెట్టిండు. ''దానికి నీనేం జెయ్యాలె? నీ తిప్పలు నీయి!'' అంట అన్నడు నసిరుద్దిన్.



## మీకు తెలుసా?



**మన** దగ్గర వీకెండ్స్‌లోనో.. కొన్ని ప్రత్యేక రోజుల్లోనో రెస్టారెంట్లకు వెళ్లి భోజనం చేస్తుంటాం. కానీ, సింగపూర్‌లో.. దాదాపు 55శాతం మంది నిత్యం మూడుపూటలా రెస్టారెంట్లలోనే తినేస్తారట. అక్కడ బయటి భోజనం రుచిగానేకాదు.. శుచిగానూ వండుతారు మరి. అంతేకాదు.. ఇంట్లో వంట చేసుకుంటే అయ్యే ఖర్చు కన్నా.. రెస్టారెంట్లలోనే ధర తక్కువగా ఉంటుందట.

## అమర్చండి



N E O G A R

**బొమ్మ ఆధారంగా అక్షరాలను సరైన క్రమంలో అమర్చండి.**

## పద్యం - భావం

**వంపుకర్రగాచి వంపు తీర్చగవచ్చు**
**కొండలన్ని పిండిగొట్టవచ్చు**
**కఠినచిత్తు మనసు కరిగింపగా రాదు.**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**తాత్పర్యం :** వంకరగా ఉండే కర్రను.. మంటలో వేడిచేసి తిన్నగా చేయవచ్చు. కొండలను కూడా పిండి చేయవచ్చు. కానీ, కఠినంగా ఉండేవాణ్ని మాత్రం దయామయుడిగా మార్చలేం.